ఇంకెక్కడ దొరుకుతుంది ప్రేమ?

సంపాదించాలి! ఎలా? దొంగతనం చేసా? ఊహూ. ఎక్కడ వుంటుందని దొంగతనం చేయాలి? నీకై నీవు సంపాదించుకోవాలి. నీలోంచి జాలువారాలి స్రవంతిలా! అది ప్రేమించే హృదయంలోకి చేరిపోవాలి. ఆ హృదయంలోంచి స్పందన రావాలి. ఆ స్పందన నీలోకి... ఇలా... ఎదుటివారి వ్యక్తిత్వాన్ని బట్టి ఉంటుంది స్పందన! నీలో, నీ హృదయంలో, నీ మనస్సులో, నీ శరీరంలో, నీ అణువణువులో ప్రేమతత్వం నిండిపోవాలి. అప్పుడే నీవంటే మరొకరికి ప్రేమ కలుగుతుంది. నిన్ను ప్రేమిస్తాను! అంతేగాని నీవు బలవంతం చేస్తే, దొంగతనం చేస్తే, హత్యచేస్తే ప్రేమ లభించదు. అది ఒక తపస్సు లాంటిది.

## "ఇన్ సేన్ డిజైర్" కథ ఆధారంగా



శైలజ మనస్సు ఆమెని వెక్కిరిస్తోంది. మరో రకంగా చెప్పాలంటే హెచ్చరిస్తోంది. అసహనంగా బెడ్‌పై కదిలింది. అది మానసిక రోగులకు చికిత్స చేసే మెంటల్ హాస్పటల్! పిచ్చాసుపత్రి! సాయంకాలపు నీరెండ శైలజ పడుకున్న గదిలోకి వచ్చి శైలజను మరింత కల్లోల పరిచింది. సరిగ్గా ఆ రోజు సాయంకాలమే... అదే ఎండ... అదే వాతావరణం.. శ్రీనివాస్... గతస్మృతుల కౌగిలిలో ఒరిగిపోయింది శైలజ.

★ ★ ★ ★ ★

శ్రీనివాస్‌తో అక్క పెళ్లి జరగడం ససేమిరా ఇష్టం లేదు శైలజకు. ఎంత బాగుంటాడో! అందం ఆడవాళ్ళలోనే ఉంటుందని భ్రమించింది శైలజ ఇన్నాళ్ళూ! శ్రీనివాస్‌ని చూశాక ఆ భ్రమ తొలగిపోయింది. ఆరడుగుల ఆజానుబాహుడు. అందంలో శ్రీరామచంద్రుడు. ఏ ఆడపిల్ల దృష్టి అతడిపై పడినా బలవంతంగా దృష్టి మరల్చుకోవాల్సిందే తప్ప తేలిక భావం ఇసుమంతైనా కలగదు అతణ్ణి చూస్తుంటే! అంతటి అందగాడు తన సొంతం కాకుండా అక్క మొగుడై పోతే ఎలా? రోజూ రాత్రిళ్లు తన కళ్ళముందే అక్కతో సరసాలు, శృంగారాలు జరుపుతుంటే తన శరీరం, మనసు ఎలా ఊరుకుంటుంది? ఊహూ అతడి కౌగిలిలో తానే నలిగిపోవాలి. అలా ఇష్టానుసారంగా సాగిపోతున్న ఆలోచనలకి అడ్డుకట్ట వేసి కర్తవ్యం ఆలోచించాలి అని అనుకుంది శైలజ. వాళ్ళ పెళ్ళి దగ్గర పడుతున్న కొద్దీ శైలజ మానసికంగా అప్‌సెట్ అయిపోసాగింది.

అక్క సలోమి కూడా రోజూ అందంగా తయారవుతోంది. మొదలే అదంగత్తె! తీరిగ్గా కూర్చుని అందాన్ని దిద్దుకుంటే ఇంకా అందంగా మారిపోతుంది. శైలజ ఓ ప్రయోగం చేసింది.

'సలోమి మంచిది కాదు. శీలవతి కాదు. ఒకరితో కాదు ఇద్దరు మగాళ్ళతో శారీరక సంబంధాలు పెట్టుకుంది. అలాంటి అమ్మాయిని పెళ్ళి చేసుకుని మోసపోవద్దు' అంటూ లేనివి కల్పించి శ్రీనివాస్‌కి ఆకాశ రామన్న ఉత్తరం రాసింది.

అయినా శ్రీనివాస్‌లో కొంచెమైనా మార్పురా

లేదు. శైలజలో కోపం, అసహ్యం మరింత పెరిగాయి. పట్టుదల పెరిగింది. అయినా ఏమీ చేయలేకపోయింది. శ్రీనివాస్, సలోమిల పెళ్ళి వైభవంగా జరిగిపోయింది శైలజ కళ్ళముందే ఇద్దరూ ఏకమయ్యారు.

"సలూ డియర్! నీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది. ఇంత అందాలరాశి నా సొంతమైందన్న నిజం ఇంకా మింగుడు పడడమే లేదు. నేనింకా కలగంటున్నానే అనుకుంటున్నాను. ఏదీ! నీ కౌగిలిలో నన్ను బంధించి ఇది నిజమే అని చెప్పు" ఇద్దరి కౌగిలింతలు.

"నేను నీ దాన్నే కదా! మరీ అంత కంగారెందుకు? మీ దూకుడు రాత్రికి చూపిద్దురు" అంటూ సలోమి మాటలు వింటుంటే కు మతిపోతోంది.

గాళ్ళుండేది రెండు రూముల ఇల్లే కావడంతో ళ్ళు శైలజకు నిద్రపట్టడం లేదు. మధ్య రాత్రి ందాకా పక్క రూములో సలోమి, శ్రీనివాస్‌ల గార క్రీడలు కళ్ళతో చూడకున్నా చెవులకు తం స్పష్టంగా వినిపిస్తూనే వున్నాయి. యవ్వనం ిన్న మరో ఆడది వుందన్న స్పృహ వాళ్ళిద్దరిలో క్కరికీ లేదు.

గారి ఉత్సాహానికి మంచం బాధతో మూల , తమకం ఆపుకోలేక అక్క సలోమి అరిచే వింత అరుపులు, ఉద్రేకంలో శ్రీనివాస్ శ్వాస, ముద్దుల నిశ్శబ్ద శబ్దాలు... ఓహ్! ఏమిటి? ప్రతిక్షణం వాళ్ళ శరీరాల రాపిళ్ళు ఎంటే శైలజకు నిద్రకాదు పిచ్చెక్కుతోంది. ఏ గారు రూముల్లో మాగన్నుగా నిద్రపట్టే పట్టగానే తెల్లవారిపోయేది.

సలోమికి చెల్లెలు శైలజ అంటే ప్రాణం. ండ్రులు ప్రేమను కోల్పోయిన చిన్నారిని అన్నీ అయి పెంచి పెద్ద చేసింది. అందుకే పెళ్ళి కున్నా చెల్లెలును వదిలి వెళ్ళలేక శ్రీనివాస్‌నే ంతంగా తమ ఇంట్లోనే ఉండేట్లు ఒచింది.

శ్రీనివాస్‌ని ఆకర్షించడానికి శైలజ ఎన్నో త్నాలు చేసింది. కనీసం ఒక్కసారైనా అతడి రిలో ఇమిడి పోవాలని, అతడి పొందులో భవాన్ని సంపాదించాలని కోరుకుంది. ఆమె ఆశ మాసే అయింది.

సలోమికి కనిపించకుండా బాత్‌రూంలో స్నానం సగం బట్టలే కట్టుకుని బయటికి వచ్చేది. మన, బలమైన వక్షోజాలని అలవోకగా చూపిం ఆ దృశ్యం తప్పిదారి కనిపిస్తే శ్రీనివాస్ ఫులు మరల్చేవాడు. లేకుంటే కొద్దిసేపు టికి వెళ్ళిపోయేవాడు. ఆ సమయంలో శైలజ క్కనేది. ఇంతటి భయస్థుడు అక్కతో అంత ంగా ఎలా వుంటాడు అనుకునేది.

సాయంత్రాలు అతడు ఇంటికి వచ్చే సమయా నికి ఏదో సీరియస్‌గా చదువుకుంటున్నట్లు కూర్చునేది. ఆ కూర్చోవడం ఎలా వుంటుందంటే పిక్కల పైదాకా లంగాను లాగి మోకాళ్ళు కాస్త వంచి కూర్చునేది. పైకి లంగా ఉన్నట్లే వున్నా కిందిభాగం జారిపోయి ఉండడంతో జఘన భాగం స్పష్టంగా కనిపించేది. అలా ఎన్నోసార్లు కూచుంది. ఆ దృశ్యం ఎన్నోసార్లు శ్రీనివాస్ చూశాడు కూడా! అయినా శ్రీనివాస్‌లో చలనం లేదు. మరదలిపై కనికరం కలగలేదు.

తాను అలా అంగాంగాలు ప్రదర్శిస్తుంటే శ్రీనివాస్‌లో సహనం రోజురోజుకు హద్దించుకు పోతోందని శైలజకు తెలియదు.

ఓ రోజు సాయంత్రం మామూలుగా శ్రీని వాస్ ఇంటికి వచ్చేసరికి శైలజ మామూలు

నా పెళ్ళి కాకముందు నుండీ గమనిస్తున్నాను. ఎందుకలా ప్రవర్తిస్తున్నావ్? నీ అందం నీవు బట్టలు వేసుకున్నా నాకు కనబడుతూనే వుంది. నీ శరీర ప్రదర్శన నా ముందు ఎందుకు ప్రదర్శిస్తున్నావో అర్థం కావడం లేదు. మనసా, వాచా, కర్మణా నేను ప్రేమించేది కేవలం సలోమిని మాత్రమే! నీ ప్రవర్తనతో నన్ను ఆకట్టుకోవాలని చూస్తున్నా వేమో! సారీ శైలజా. నిన్ను ఏ విధంగానూ నేను సంతోష పెట్టలేను. దయచేసి ఇక ముందు నీ ప్రవర్తన మార్చుకుంటావని అనుకుంటాను."

చిన్నసైజు ఉపన్యాసం ఇచ్చాడు శ్రీనివాస్.

"ఓస్ ఇంతేనా!" అన్నట్లు చూసింది శైలజ. అయితే బావను ఆకర్షించడానికి మరో ఎత్తు వేయాల్సిందే! అని అనుకుంటున్న క్షణంలోనే ఓ కొత్త ఆలోచన వచ్చింది.

"ప్రపంచప్రసిద్ధ శృంగార కథలు"

# ప్రియురాలి అంతరంగం

— బూర్గుల శ్రీనాథాచార్య

ధోరణిలోనే కూర్చుని వుంది. ఇంట్లో సలోమి లేదు.

"ఎక్కడికి వెళ్ళింది సలోమి?" అడిగాడు శ్రీనివాస్.

"బజారుకు కూరగాయలకు వెళ్ళింది!" కాఫీ చేయనా? హుషారుగా లేచింది శైలజ. అక్క లేదు కాబట్టి ఈ రోజు ఎలాగైనా బావను కనీసం కౌగిలింతలోనైనా ముంచేయాలి అనుకుంది.

"అవసరం లేదు గానీ! అలా కూర్చో" సీరియస్‌గా అని తానూ కూర్చున్నాడు.

"ఉరుముల్లేకుండా పిడుగులేమిటూ?" అంటూ ఆశ్చర్యపోతూ అప్రయత్నంగా కూర్చుంది శైలజ.

దేనికోసం? ఏం మాట్లాడతాడు? ఎందుకు కూర్చోమన్నాడో అర్థం కాలేదు శైలజకి. ఆమె మనసంతా ఉద్వేగంగా మారిపోయింది. అంతకు రెండు నిముషాల ముందున్న ఉత్సాహం అంతా నీరుగారిపోయింది.

ఏమిటి? అన్నట్లు చూసింది శైలజ శ్రీనివాస్‌ని

"నీ ప్రవర్తన ఏమీ బాగుండలేదు. సలోమితో

మెల్లగా లేచి శ్రీనివాస్ దగ్గరగా వచ్చి అతడి చేతులు పట్టుకుంది.

"నన్ను క్షమించు బావా! ఇన్నాళ్లూ ఏదేదో ఊహించుకున్నాను. నా ప్రవర్తన నిన్ను బాధ పెట్టివుంటే... ఇవి చేతులు కావు నన్ను క్షమించు బావా... నన్ను క్షమించు" అంటూ ఏడ్చేసింది శైలజ.

"ఛ! ఛ! దీనికే ఏడవాలా! ఊరుకో! నీవు నాకు పరాయిదానివా? మన మధ్య క్షమాపణలకు తావేలేదు. ఊర్కో!" అంటూ శైలజ కన్నీళ్లు తుడిచాడు శ్రీనివాస్.

"ఊహూ! ఊర్కో అంటే నేను ఊరుకోను. నీవు నన్ను క్షమించాను అని అనుకుంటే ఇదిగో ఈ బుగ్గ మీద ముద్దుపెట్టు! అప్పుడే నాకు తృప్తి బావా!" అంటూ తలెత్తింది శైలజ.

"క్షమించాను అని అంటున్నానుగా!"

"ఊహూ... మాటలతో లాభం లేదు బావా! నీవు క్షమించినట్లయితే ముద్దు తప్పదు బావా!"

"తప్పదా?" దీనంగా చూశాడు శ్రీనివాస్.

"తప్పదు!" అంటూ కుడి బుగ్గ చూపింది శైలజ.

అమృతం తాగిన మొహంతో అంటీ అంటనట్లు ముద్దులాంటిది పెట్టేశాడు శ్రీనివాస్ కళ్ళు మూసుకుని.

"అమ్మయ్య! ఓ చిన్న పని సాధించాను!" అనుకుంది శైలజ మనసులో.

"కాఫీ కలపనా బావా?" హుషారుగా శైలజ అడుగుతుంటే శ్రీనివాస్ కాదన లేక పోయాడు. వేడివేడిగా కాఫీ కలిపి బావకి అందించింది. కాఫీ తాగుతూ శ్రీనివాస్ అనుకున్నాడు. 'శైలజకి చిన్న తనం కదా!' అని. కాఫీ తాగుతున్న శ్రీనివాస్‌ని చూస్తూ అనుకుంది శైలజ. "హు! ఎంత తొందరగా నమ్మేశాడు బావ! ముందుందిలే ముసళ్ళ పండగ! నాతో ఒక్కసారి కలిస్తే నీ సొమ్మేం పోతుంది? ఆనాటి శ్రీరామ చంద్రుడి కంటే రెండాకులు ఎక్కువ చదివావా నీవు?' పది నిముషాల ముందు ఆమె మనసులో రేకెత్తిన ఆలోచన పూర్ణరూపాన్ని సంతరించుకుంది. దానికి గుర్తుగా ఆమె పెదవులపై సన్నటి చిరునవ్వు వెలసింది. ఆ నవ్వు వెనకాల ఆలోచన పసికట్టి వుంటే శ్రీనివాస్ శైలజని జీవితంలో ఎప్పుడూ తన దరిదాపులకి రానిచ్చేవాడు కాదు. అందుకే శ్రీనివాస్ జీవితం అలా అయిపోయింది.

★ ★ ★ ★ ★

"శైలూ! బావా నాలుగు రోజులు జాలీగా ఎక్కడైనా వెళ్దామని అంటున్నాడు" అంది సలోమి. శ్రీనివాస్ డ్యూటీకి వెళ్ళిపోయాక.

"హాలిడే ట్రిప్పా?" నవ్వుతూ అంది శైలజ.

"అలాంటిదే! పెళ్ళయ్యాక ఎటూ వెళ్ళడానికి కుదర్లేదు! ఇయర్ ఎండింగ్ కదా! సెలవులు ఊరికే పోతాయట అందుకే!"

"మరి ఎక్కడికి వెళదామని అనుకుంటున్నారు?"

"అజంతా, ఎల్లోరా!"

ఓ క్షణం ఆలోచిస్తున్నట్లుగా ఉండిపోయి అంది శైలజ.

"వెళ్ళండక్కా, చక్కటి ప్రదేశం!"

"అదేమిటే? నిన్ను విడిచిపెట్టి ఎలా వెళతాం? వెళితే అందరం కలసి వెళదాం. లేకుంటే మానేద్దాం!"

"మధ్యలో నేనెందుకే అక్కా, పానకంలో పుడకలాగ!"

"ఊహూ... అదేం కుదరదు. అందరం వెళ్ళాల్సిందే!" అంటూ గట్టిగా చెప్పేసరికి శైలజ తన ఆలోచనలను కార్య రూపంలోకి తేవడానికి సమయం ఆసన్నమవుతుంది అనుకొంది.

"ఏమిటే మౌనంగా ఉండిపోయావ్? అజంతా చూడ్డం నీకిష్టం లేదా?"

"అదికాదక్కా! ఇష్టమే. కాకపోతే ఓ చిన్న సజెషన్!" అంది శైలజ.

## నరేష్ ప్రయోగం



ప్రయోగాలంటే అందరికీ ఆసక్తి ఉన్నప్పటికీ వాటిని తామే చెయ్యాలంటే ధైర్యం సరిపోదు. అయితే నటునిగా ఎంతో కొంత కొత్తదనాన్ని సాధించాలని తపన పడే యువ హీరో నరేష్ 'చిత్రం! భళారే విచిత్రం'లో సగభాగం అంతా యువతిగా నటిస్తూ సంచలన ప్రయోగం చేస్తున్నాడు.

"ఏమిటది?" తొందరగా చెప్పు అన్నట్లు ఆసక్తిగా, ఆనందంగా ముందుకి వంగింది సలోమి.

"అజంతా వెళ్ళడం కంటే వైజాగ్ వెళితే బాగుంటుంది. అరకు కూడా చూడొచ్చు! పైగా మహారాష్ట్రలో గొడవగా వుంది కదా!"

చెల్లెలు ఆలోచన నచ్చింది సలోమికి.

"నీ తెలివి అమోఘమే శైలూ! వైజాగూ, ఆ సముద్రం చూడాలని నాకు చిన్నప్పటి నుండీ వుంది. ఎలాగూ వెళితే చిన్ననాటి కోరిక తీరినట్లు వుంటుంది. అజంతాకేం అదెప్పుడయినా చూడొచ్చు!" అంది.

"బావకు చెపుతాను. నీవంటే ఆయనకు ఇష్టం కదా!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది. ఇష్టం అన్నమాట శైలజలో ఎంత సంచలనం రేపిందో సలోమికి తెలియదు.

'తానంటే ఇష్టమా?' చిత్రంగా వుందే! ఆయనకు ఇష్టం కావాలనే గదా తాను ఎన్నో ఉపాయాలు పన్నింది. తానంటే ఇష్టపడాలని, తనను సంతోష పెట్టాలనే కదా ఎన్నోసార్లు తన అందాలను చూపింది? ఎప్పుడూ మడికట్టుకున్న అయ్యవారి పెళ్ళాంలా ఉండే బావకు తనంటే ఇష్టమా? హు అనుకుంటూ అక్కణ్ణుంచి లేచి బాత్‌రూంలోకి వెళ్ళిపోయింది శైలజ స్నానం చేయడానికి.

★ ★ ★ ★ ★

డిసెంబర్ నెల కావడంతో చలి విపరీతంగా వుంది విశాఖలో. ఓ స్టార్ హోటల్‌లో రెండు రూములు బుక్ చేశాడు శ్రీనివాస్. ముందు రోజ వెళ్ళి అరకులోయ, అందాలను చూసొచ్చారు. శైలజ అరకు అందాలను ఎన్నాళ్ళుగానో చూడాలనుకొంది. తీరా అక్కడికి వెళ్ళాక ఒంటరిదైపోయింది. అక్క భుజం చుట్టూ చేతులు వేసి బావ అందాలను చూపిస్తుంటే శైలజ మనసు మవునంగా రోదించింది. చేతులు విరిగిన సైనికుడిలా నిస్సహాయంగా వుండిపోయింది. బలవంతపు బ్రాహ్మణార్థంలా కాళ్ళీడ్చుకుంటూ తిరిగి వచ్చింది అక్కాబావల వెంట.

మర్నాటి ఉదయానికల్లా సలోమికి బాగా జలుబు చేసింది. చల్లటి వాతావరణం, నీళ్ళు మారడంతో సలోమి భరించ లేకపోయింది.

"ఏమండీ మీరు ఇద్దరూ వెళ్ళిరండి! నా ఒక్కదాని కోసం రోజంతా ఎందుకు ఈ గదిలో బంధించుకుంటారు? ఈ చల్లటి గాలిలో బయట తిరగడం నా వల్లకాదు కానీ, మీరూ, శైలూ వెళ్ళి బీచ్ అది చూసిరండి రేపటికి తగ్గిపోతే నేనూ మీతో వచ్చేస్తాను కదా! ఈ రోజుకి పుస్తకాలతో కాలక్షేపం చేస్తాను గానీ మీరు వెళ్ళిరండి." అంటూ సలోమి భర్తను మధ్యాహ్నం దాకా పోరుపెట్టి భోజనాలయ్యాక భర్తను, శైలూను పంపించింది.

"శైలూకి అన్నీ చూపించండి. మళ్ళీమళ్ళీ వస్తామా ఏమన్నానా?" భర్తకు చెప్పింది. 'అలాగే' అన్నట్లు తలూపాడు శ్రీనివాస్. సలోమిని వదిలి వెళ్ళాలన్న ఉత్సాహమే లేదు అతనిలో. సలోమి బలవంతం మీద బయటికి కదిలాడు.

బీచికి చేరాక శ్రీనివాస్ అడిగాడు.

"శైలూ! సముద్రం మీదికి వెళదామా?"

"షికారుకా? ఎలా వెళదాం బావా?" అమాయకంగా అంది శైలజ.

"పడవమీద!"

"మరి పడవ ఏది?"

"నే తెస్తాగా!" అంటూ వెళ్ళిపోయాడు శ్రీనివాస్. దూరంగా బెస్తవాళ్ళ పడవలున్నాయి. శ్రీనివాస్ వెళుతున్న వైపు చూసి నవ్వుకుంది శైలజ.

తీరా శ్రీనివాస్ బెస్తవాళ్ళ పడవ తెచ్చాక శైలజ అంది.

"బావా! ఇంత చిన్న పడవమీద ఇద్దరం షికారుకి వెళితే అంతే!"

"ఏం? ఎందుకు?" భయంగా అడిగాడు శ్రీనివాస్.

శైలజ పెద్దగా నవ్వింది నీకీ మాత్రం తెలియదా అన్నట్లు.

ఏమాత్రం బ్యాలన్స్ అటుఇటు అయినా ఇద్దరం పడిపోతాం! పైగా నీకు ఈదడం రాదుగదా! అందుకే..." అంటూ దీర్ఘం తీసి అంది శైలజ.

"నీవు ఒక్కడివే వెళ్ళు బావా! నిన్ను చూస్తూ ఈ ఒడ్డునే కూర్చుంటాను!"

"నీకు ఈత వచ్చుకదా! నేను పడిపోతే నీవు రక్షించవా?"

"ఎందుకు బావా అంత దూరపు ఆలోచన. నీవు వెళ్ళు!" అంది.

"సరే... నీ ఇష్టం!" అంటూ శ్రీనివాస్ పడవని నీళ్ళలోకి తోసి తానెక్కి లోపలకి వెళ్ళిపోయాడు.

"అమ్మయ్య!" అనుకుంటూ చుట్టూ చూసింది శైలజ. సాయంకాలం, రివ్వున వీస్తోంది గాలి. చల్లగా! శరీరాన్ని గిలిగింతలు పెట్టే చలి! శైలజ శరీరం జివ్వుమంది.

మనుష్య సంచారం బొత్తిగా లేదు ఆ సమయంలో. బీచంతా దాదాపు నిర్మానుష్యంగా ఉంది.

మెల్లిగా లేచి సముద్రం వైపు అడుగులేసింది శైలజ. నీళ్ళు మోకాళ్ళను తడిపి, తొడలను తాకుతుంటే నీళ్ళ మీదికి వాలి పోయింది. వేగంగా ఈదుతూ చూసింది దూరంగా శ్రీనివాస్ పడవ ఒద తెడ్డుతో కుస్తీ పడుతున్నాడు. మరింత వేగాన్ని పెంచింది శైలజ. ఆమెకి బ్రహ్మాండంగా వచ్చు ఈత. రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో గత సంవత్సరం గోల్డ్ మెడల్ సంపాదించింది.

పది నిముషాల తర్వాత శ్రీనివాస్ పడవను చేరుకుంది. "హాయ్ బావా!" అంది నవ్వుతూ.

"శైలజను చూసి ఆశ్చర్యం, భయం కల్గింది శ్రీనివాస్‌కి. ఇది సముద్రం! ఇందులో రకరకాల విష జంతులుంటాయి అన్న ధ్యాస కూడా లేదా శైలజకి!" అనుకున్నాడు శ్రీనివాస్.

"అయ్యో! శైలూ! ఏమిటింత సాహసం? ఇది స్విమ్మింగ్‌పూల్ కాదు ఈదడానికి. సముద్రం!" అన్నాడు భయంగా.

"నాకేం భయం లేదు గానీ! ఒక్కసారి నీ అందుకావాలి బావా! నీతో సుఖాన్ని పంచుకోవాలి. ఇస్తావా?"

శ్రీనివాస్ ముఖం కోపంతో జేవురించింది.

"వెళ్ళిపో శైలూ...!" కోపంతో ఇంకేమీ అనలేకపోయాడు.

జాకెట్ హుక్స్ తీసేసి ఒక్కసారిగా పైకి లేచి పడవ అంచుల్ని పట్టుకుంది. నీళ్ళు బొట్లుబొట్లుగా కారుతున్న శైలజ గుండెల్ని చూసి నీళ్ళు నమిలాడు శ్రీనివాస్ ఒక్క క్షణం. మరుక్షణంలో దృష్టి మార్చుకొని.

"శైలూ! నన్ననవసరంగా ఇబ్బంది పెట్టకు. నన్నెం దుకు అర్థం చేసుకోవు? నాకు నలోమిపై తప్ప ఏ స్త్రీపైనా మోజులేదు" అన్నాడు బాధగా.

"బావా! ఒక్కసారి ప్లీజ్! ఒద్దుకు పదబావా!" అనుకుంది శైలజ.

"సారీ శైలూ!" అని అంటుండగానే శైలజలో సహనం కట్టలు తెంచుకుంది. తను పట్టుకున్న పడవ అంచుల్ని బలంతో కిందికి వంచింది. అంతే!

అందులో నిలబడ్డ శ్రీనివాస్ బేలన్స్ తప్పి నీటిలోకి ఒరిగిపోయాడు. పడవ తిరిగిపోయింది.

ప్రాణభీతితో చేతులు, కాళ్ళు కొడుతూ ఈదడానికి ప్రయత్నం చేశాడు. లాభం లేదు! నీళ్ళలో మునిగిపోయాడు. కొన్ని క్షణాలకి పైకి తేలాడు. చుట్టూ చూశాడు దూరంగా శైలజ!

"శైలూ! రక్షించు! హెల్ప్‌మి!" అరిచాడు ఏడుస్తూ. ఉప్పునీళ్ళు మింగుడు పడక దగ్గు! నోరంతా మంట!

"ప్రాణం రక్షించడానికి ఇప్పుడు నీవెంత బాధపడుతున్నావో నీతో సుఖం పంచుకోవాలని నేను అంత కంటే ఎక్కువ బాధపడ్డాను" అంది శైలజ.

"ప్లీజ్... శైలూ...,ర... క్షిం... చు!"

మరోసారి మునిగిపోయి నీటిపైకి తేలాడు శ్రీనివాస్. అతడి ముఖంలో చావు భయం తాండవిస్తోంది.

"నీవడిగింది... ఇ... స్తా... ను..."

ఇప్పుడు రక్షించి ఒడ్డుకు తీసికెళ్ళాక ఇస్తాడన్న నమ్మకమేముంది? పైగా ఇంటికెళ్ళాక అక్కతో ఈ విషయం చెబితే...!

ఒక్కక్షణం శైలజ శరీరం భయంతో వణికింది. ఆమె చూస్తుండగానే శ్రీనివాస్ నిస్సహాయంగా నీళ్ళలోకి మునిగిపోయాడు. రెండు నిముషాల దాకా చూసింది శైలజ పైకి తేలుతాడో ఏమోనని. ఊహూ! ఒడ్డుకు చేరుకుని ఇంటికి వెళ్ళిపోయింది.

బావ నీటిలో మునిగిపోయాడని, తాను ఆ సమయంలో ఒడ్డున ఉన్నానని అక్కకి చెప్పింది.

రెండు రోజుల తర్వాత పోలీసుల వేటలో శ్రీనివాస్ అస్థిపంజరం మాత్రం దొరికింది. పోలీసుల ఇంటరాగేషన్‌లో కూడా అదే చెప్పింది. అందరూ ఆమె మాటల్నే నమ్మేశారు. నలోమికి శైలజపై అసలే అనుమానం లేదు. ఆయనకు ఈతరాదు! నీటిలో పడి మునిగిపోయి ఉంటాడు అని మాత్రమే అనుకొంది!


ఈ సంఘటన జరిగిన రెణ్ణెల్లదాకా శైలజ ఎక్కడికి వెళ్ళినా జనంలో శ్రీనివాస్ మొహమే కనిపించేది. 'చనిపోయిన వ్యక్తి ఇక్కడికెలా వచ్చాడు?' అనుకొని మళ్ళీ చూసేలోగా అతడు కనిపించక పోవడం! ఇలా ఎటుచూసినా అతడి మొహమే! నిద్రలో కూడా అతడే!

రెణ్ణెల్ల తర్వాత శైలజ మెదడు దెబ్బతింది! ఆమె పిచ్చిదైంది.

★ ★ ★ ★ ★

"శ్రీనివాస్ చచ్చిపోయాడు. అతణ్ణి నేనే చంపాను! అతణ్ణి నేనే చంపాను!" శైలజ అరుపులు విని డాక్టర్లు పరుగెత్తుకుంటూ వచ్చారు. మత్తు ఇంజెక్షన్ ఇస్తూ ఓ డాక్టరు.

"ఎప్పుడూ ఇదే మాట అంటుంది. మెదడు



## కృతజ్ఞతలు

గత యాభై వారాలుగా మయూరి సచిత్రవారపత్రికలో "ప్రపంచప్రసిద్ధ శృంగార కథలు" శీర్షికన కథలు వ్రాశాను.

నన్నో రచయితగా సాహితీ లోకానికి పరిచయం చేసిన ఘనత మయూరి వారపత్రికదే! ఎడిటర్ శ్రీ డి. శివ్‌రెడ్డి గారికి, అడుగడుగునా నన్ను ప్రోత్సహించిన శ్రీ జె. కిషోర్ గారికి, పత్రికా సిబ్బందికి నేనెంతో ఋణపడి వున్నాను. ఈ సహకారం భవిష్యత్తులో కూడా ఉంటుందని ఆశిస్తున్నాను.

వృత్తిరీత్యా ఉపాధ్యాయుడినైనా, ప్రవృత్తి సాహిత్యమే. నేనొక రచయితగా సాహితీ రంగంలో నిలబడాలని అభిలషించే నా జీవన సహచరి పద్మజకి కూడా నేను ఋణపడే వున్నానేమో!

— బూర్గుల శ్రీనాధశర్మ.

పోల్కంపల్లి.

బ్యాలన్స్ కోల్పోయింది. ఆ చనిపోయినతను ఈమె సిస్టర్ హస్బెండ్! అతడు నీటిలో మునిగిపోవడం ఈమె చూసింది. అప్పటి నుండీ ఇదీ వ్యవహారం!" అంటే... మరొకతను "ఈమే చంపిందేమో?" అని అంటున్నాడు.

ఆ మాటలన్నీ వినబడుతున్నాయి శైలజకు.

"అవును డాక్టర్ నేనే అతణ్ణి చం......" నిద్రలోకి జారిపోయింది శైలజ. నవ్వుకుంటూ వెళ్ళిపోయారు డాక్టర్లిద్దరు.

చాలాసేపటికి మెలకువ వచ్చి చూస్తే సాయంకాలపు సూర్యుడు కిటికీలోంచి తొంగి చూస్తున్నాడు.

"హూ అందరూ నేను పిచ్చిదాన్నని అనుకుంటున్నారు. నిజానికి నాకు పిచ్చి ఉంటే కదా! శ్రీనివాస్‌ని నేనే చంపానని నిజం చెప్పినా నమ్మడం లేదు! ఎంతకాలం ఈ బెడ్‌మీద గడపాలో!" అనుకుంటూ శ్రీనివాస్ నీళ్ళల్లో మునిగిపోతున్న దృశ్యం గుర్తుకు రాగా భయంతో నిండా దుప్పటి కప్పేసుకుంది శైలజ. అప్పుడనుకుంది మనిషిని చంపినా ప్రేమను పొందలేనని! ●